# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 29.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 154 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి


శుక్రవారం, సూర్యోదయం: 6-29, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి ఉదయం 8-40 వరకు, తదుపరి చతుర్దశి. నక్షత్రం: స్వాతి ఉదయం 10-18 వరకు, తదుపరి విశాఖ. వర్జ్యం: సాయంత్రం 4-26 నుంచి సాయంత్రం 6-11 వరకు. రాహుకాలం: ఉదయం 10-40 నుంచి పగలు 12-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-43 నుంచి ఉదయం 9-28 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-26 నుంచి పగలు 1-11 వరకు. అమృతకాలం: రాత్రి 2-56 నుంచి తెల్లవారుజామున 4-41 వరకు. మాస శివరాత్రి.

• నేడు దీక్షా దివస్



# ఆమరణ దీక్షకు 15 ఏండ్లు

- స్వరాష్ట్ర కలను సాకారం చేసిన కేసీఆర్ దీక్ష
- తెలంగాణ చరిత్రలో నిలిచిన ఉద్విగ్న క్షణాలు
- దీక్షాదివస్ నిర్వహణకు బీఆర్ఎస్ ఏర్పాట్లు

'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అని ప్రతినబూని ఆమరణ దీక్షకు దిగి మూడున్నర కోట్ల ప్రజల సామూహిక స్వప్నాన్ని, స్వరాష్ట్రాన్ని సాకారం చేసిండు కేసీఆర్. తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపుతిప్పిన రోజు 2009 నవంబర్ 29. ఆ రోజును దీక్షాదివస్‌గా ఏటా జరుపుకొంటున్నది తెలంగాణ. నేడు పదిహేనేండ్ల పండుగ! › 10

• అలుముకున్న అనుబంధం



ఎర్రవల్లిలోని తన నివాసంలో ఉద్యమ సహచరుడు, మాజీ ఎమ్మెల్సీ మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని ఆత్మీయ ఆలింగనం చేసుకుంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

'విత్ లవ్.. ఫ్రమ్ కేసీఆర్'

# ఆత్మబంధువుకు ఆత్మీయ వీడ్కోలు

ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసం గురువారం ఓ అపురూప దృశ్యానికి వేదికైంది. అత్మీయ అనుబంధాల కలబోతకు కేరాఫ్ అయ్యింది. గాలి కూడా క్షణకాలం స్తంభించిపోయేంత గాఢమైన స్నేహానుభూతికి చిరునామా అయ్యింది. స్నేహానికి కేసీఆర్ ఇచ్చే విలువకు కొలమానం అయ్యింది. రెండున్నర దశాబ్దాలపాటు తనతో కలిసి నడిచిన శీనన్న (మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి) జ్ఞాపకాల దొంతరలో కేసీఆర్ తడిసిముద్దయ్యారు.

పుట్టి పెరిగిన గడ్డను వీడి పిల్లలతో శేష జీవితాన్ని గడిపేందుకు శ్రీనివాస్‌రెడ్డి అమెరికా వెళ్తున్న వేళ కేసీఆర్ ఆయనకు జీవితాంతం మర్చిపోలేని బహుమానం ఇచ్చారు. కుటుంబ సమేతంగా ఇంటికి పిలిపించుకుని ఆతిథ్యమిచ్చి, ఘనంగా సత్కరించారు. 'విత్ లవ్.. ఫ్రం కేసీఆర్' అని రాసున్న లాకెట్‌ను తొడిగి ఖండాలు దాటినా వెంటే ఉంటానని మాటిచ్చారు.

## 25 ఏండ్ల ఉద్యమ సహచరుడికి కేసీఆర్ ఘన సత్కారం

- ఉద్యమ పథం నుంచి తెలంగాణ భవన్ బాధ్యతల దాక..
- కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకున్న మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి
- బీఆర్ఎస్ అధినేత గుండెల్లో ఆయనకు ప్రత్యేక స్థానం
- శేషజీవితం అమెరికాలో కొడుకు వద్ద గడపాలని నిర్ణయం
- సగౌరవంగా స్వాగతించిన కేసీఆర్.. దంపతులకు సత్కారం
- 'విత్ లవ్.. ఫ్రం కేసీఆర్' రాసి ఉన్న గోల్డ్ లాకెట్ బహూకరణ



హైదరాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించిన మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డిని కేసీఆర్ గురువారం ఘనంగా సత్కారించారు. 85 ఏండ్ల శ్రీనివాసరెడ్డికి కేసీఆర్ వద్దే ఉండాలని ఉన్నా పిల్లల మాట కాదనలేక వారితో కలిసి అమెరికా వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో తనతో కలిసి పనిచేసిన ఆత్మీయుడిని కేసీఆర్ ఎర్రవల్లిలోని తన నివాసానికి పిలుచుకొని కుటుంబ సమేతంగా ఆత్మీయంగా సత్కరించారు. కేసీఆర్ ఆత్మీయ రూపానికి, అవ్యాజ్యమైన ప్రేమకు తార్కాణమిది. తమ 25 ఏండ్ల ప్రయాణంలో చోటుచేసుకున్న › 5వ పేజీలో

# మూసీ సాయమూ మోసమే!

## పార్లమెంటునూ తప్పుదోవ పట్టిస్తున్న రేవంత్: హరీశ్

- పరిహారంపై ప్రజలను, కేంద్రాన్ని మాయ చేస్తున్నడు
- 2013 భూసేకరణ చట్టం అమలుపై పచ్చి అబద్ధాలు
- నిర్వాసితుల్లో ఏ ఒక్కరికీ 250 గజాల ఇల్లు ఇవ్వలేదు
- ఎవరికీ, ఎక్కడా 7.5 లక్షల పరిహారమూ ఇవ్వలేదు
- ఇకపై ఇండ్లు కూల్చబోమంటూ ఇప్పుడు చెప్తున్నరు
- మరి ఇప్పటికే కూల్చిన ఇండ్ల బాధితుల సంగతేంది?
- మూసీపై పార్లమెంటులో బీఆర్ఎస్ ప్రివిలేజ్ మోషన్
- నిరుపేదల పక్షాన లీగల్‌సెల్ ఆధ్వర్యంలో కోర్టుకెళ్తాం
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు భరోసా



మూసీపై ఎలాంటి ముందస్తు ప్రణాళిక, డీపీఆర్ లేకుండా 280 కుటుంబాల ఇండ్లు కూల్చారు. వర్షం వస్తున్నా పట్టించుకోకుండా వారిని రోడ్డున పడేశారు. వారి మానసిక క్షోభను ఎలా భర్తీ చేస్తావ్ రేవంత్

-హరీశ్‌రావు


హైదరాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రజలతోపాటు పార్లమెంటును సైతం సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో కేంద్ర ప్రభుత్వానికి పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. పార్లమెంట్‌లో బుధవారం బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి మూసీ బాధితుల పరిహారంపై ప్రశ్నిస్తే భూసేకరణ చట్టం -2013 అమలుచేస్తున్నట్టు చెప్పారని విమర్శించారు. మూసీ బాధితులకు › 10వ పేజీలో



## కాంగ్రెస్‌కు ఓటేసినందుకు చెంపలేసుకుంటున్న!

- రేవంత్ సర్కారు తీరుపై మండిపడ్డ గౌరమ్మ
- ఖమ్మంలో ఏడాది పాలన ప్రచార జాతా కళాకారులతో చిరు వ్యాపారి వాగ్వాదం
- కేసీఆర్ ఉంటే అన్నీ ఇస్తుండెనని వ్యాఖ్య
- సోషల్ మీడియాలో వీడియో వైరల్ › 2

# ఏడాది పనితనం ఎట్లున్నది?



- మీ కుటుంబానికి ఎన్ని స్కీంలు అందినయ్?
- సీఎం ఓకేనా? మార్చుతారని భావిస్తున్నారా?
- దక్షిణ తెలంగాణ జిల్లాల్లో రహస్యంగా సర్వే
- ఓ కాంగ్రెస్ మంత్రే చేయిస్తున్నట్టు ప్రచారం
- ఆయనొద్దు.. ఈయనొద్దు.. కేసీఆరే రావాలె!
- సర్వేలో కుండబద్దలు కొడుతున్న ప్రజానీకం

హైదరాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి పాలన మీద రహస్య సర్వే జరుగుతున్నది. కాంగ్రెస్‌కు ఎక్కువ సీట్లు అందించిన దక్షిణ తెలంగాణ జిల్లాల్లో సర్వే సాగుతున్నది. రేవంత్‌రెడ్డి పరిపాలన తీరు తెన్నులు, ప్రజల మనోభావాల మీదనే దృష్టి పెట్టి సర్వే నిర్వహిస్తున్నారు. ప్రశ్న ఏదైనా సరే! జనం పదే పదే కేసీఆర్ పేరును తల్చుకుంటున్నట్టు ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు. సర్వే ఎవరు చేయించారనే దానిపై ఆసక్తికర చర్చ జరుగుతున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై పలు సంస్థలు సర్వే చేస్తున్నప్పటికీ ప్రధానంగా రెండు సంస్థల సర్వేల మీద ఆసక్తి నెలకొన్నది. సీఎంగా రేవంత్ ఓకేనా? సూర్యాపేట జిల్లా నూతన్‌కల్, మద్దిరాల మండలాల్లోని పలు గ్రామాల్లో › 11వ పేజీలో

## 29వ సారి..!

నేడు మళ్లీ ఢిల్లీకి రేవంత్‌రెడ్డి › 8

## గుట్టుగా 'తెలంగాణ తల్లి' విగ్రహం

- రూపురేఖలపై ప్రభుత్వం గప్‌చుప్
- రహస్యంగా డిజైన్లు సిద్ధం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అందరి సూచనలు తీసుకోకుండానే తయారీ › 8

## దిగుబడి రాక రైతు ఆత్మహత్య

నిర్మల్ జిల్లాలో విషాదం › 11

## టెన్త్‌లో గ్రేడింగ్ ఎత్తివేత

- 20 ఇంటర్నల్ మార్కుల తొలగింపు
- మళ్లీ 100 మార్కులకు ఎగ్జామినేషన్ › 11
- ఇకనుంచి 24 పేజీల ఆన్సర్‌షీట్ బుక్‌లెట్
- ఎస్సెస్సీ మార్కులతోనే ఇంటర్ అడ్మిషన్లు
- ఇంటర్ ఫస్టియర్‌లో 'దోస్త్' తరహా అడ్మిషన్లు






• పాఠశాల చుట్టూ పోలీస్ పహారా



ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురైన నారాయణపేట జిల్లా మాగనూరు పాఠశాలకు బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులు రాకుండా గురువారం పహారా కాస్తున్న పోలీసులు

# తీరు మారని గురుకులాలు

- పెద్దాపూర్ గురుకులం వంటగదిలో ఎలుకలు.. ఇటీవల అక్కడే పాముకాటుకు విద్యార్థి మృతి
- మధ్యాహ్న భోజనం తిని నలుగురు బడిపిల్లలకు అస్వస్థత.. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘటన
- ఉడకని అన్నం, నీళ్ల చారు మాకొద్దు!.. ఖమ్మం, యాదాద్రి జిల్లాల్లో విద్యార్థుల ఆందోళన
- ఎట్టకేలకు ప్రభుత్వంలో కదలిక.. ఆహార నాణ్యత పరిశీలనకు టాస్క్‌ఫోర్స్ కమిటీలు › 2

• లగచర్ల సెగ

# దుద్యాలలో కొత్తగా పోలీస్ స్టేషన్

- ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ విడుదల
- లగచర్ల ఘటనతో సర్కారు నిర్ణయం

కొడంగల్, నవంబర్ 28: లగచర్ల ఘటనతో ఇంటాబయట పరువు పోగొట్టుకున్న ప్రభుత్వం అప్రమత్తమైంది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతులు దాడి ఘటనను ముందుగా పసిగట్టలేకపోవడం నిఘా వైఫల్యమేనన్న విమర్శలు వెల్లువెత్తాయి. లగచర్ల ఘటన అనంతరం అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నది. ఈ నేపథ్యంలో ఇకపై ఇటువంటి ఘటనలు జరిగితే వెంటనే అదుపుచేసేందుకు దుద్యాలలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం గురువారం నోటిఫికేషన్ జారీచేసింది. బొంరాస్‌పేట పరిధిలోని దుద్యాల గ్రామాన్ని 21 గ్రామ › 5వ పేజీలో

## 12న కోర్టుకు రండి

- మంత్రి సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు
- అక్కినేని నాగార్జున పిటిషన్‌పై సెక్షన్ 356 బీఎన్ఎస్ కింద కేసు నమోదు › 9

## సంబరాల కోసం 'స్థానిక' ఎర!

- సంక్రాంతి తర్వాత ఎన్నికలంటూ ప్రచారం
- అనుకూల మీడియాకు ప్రభుత్వం లీకులు?
- విజయోత్సవాలు గట్టెక్కించేందుకేనని టాక్
- కొలిక్కిరాని బీసీ డెడికేటెడ్ కమిషన్ పని › 8
- నివేదిక లేకుండా రిజర్వేషన్ల ఖరారు ఎలా?
- సర్కారు బీసీ కోటాకు ఎసరు పెట్టే యోచన?
- అనుమానం వ్యక్తంచేస్తున్న బీసీ సంఘాలు

• రైతు సదస్సులో కలెక్టర్‌కు అవమానం



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ శివారులో రైతు పండుగ పేరిట నిర్వహించిన సంబురాల్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయినికి అవమానం జరిగింది. మంత్రులు తుమ్మల, రాజనరసింహ, జూపల్లితోపాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతోపాటు కాంగ్రెస్ నాయకులూ హాజరయ్యారు. వారంతా వేదికపై కుర్చీల్లో కూర్చుండగా.. కలెక్టర్‌ను మాత్రం వేదికపైకి పిలిచి కుర్చీ ఇవ్వకుండా ఇలా నిలబెట్టారు.